


ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం పామర్రులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దడాల సూర్య నారాయణ కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5.15లక్షల చెక్కును మంత్రి వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా మృతుని భార్య దడాల దుర్గభవానికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసంశెట్టి సూరిబాబు, గ్రామ కార్యదర్శి ఎస్.సీతారామయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




పొంగుతున్న డ్రెయినేజీలు

రోడ్డుపైకి చేరుతున్న మురుగునీరు
అధ్వాన్నంగా పారిశుధ్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం

చిన్నపాటి వర్షానికే పట్టణంలోని 23వ వార్డులో డ్రెయినేజీలన్నీ పొంగిపొర్లుతున్నాయి. మురుగునీరు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో ప్రయాణికులు, ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఐదేళ్ల శిథిలమైన డ్రెయినేజీల్లో నేటికీ ఉన్నాయి. దీంతో వర్షాలకు మురుగునీరు, వర్షపునీరు చేరి రోడ్లను ముంచెత్తుతున్నాయి. వర్షాలు లేని సమయంలోనూ కొన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. మురుగునీరు చేరడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. చెత్తసైతం ఈ మురుగునీటిలోనే నానడంతో అటుగా వెళ్లాలంటేనే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. స్థానికుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఎప్పుడు ఏ రోగం వస్తుందోనని వారు భయాందోళన చెందుతున్నారు. మురుగునీటిలో పందుల సంచారం కూడా ఎక్కువగా ఉంది. ఫలితంగా పారిశుధ్యం మరింత అధ్వాన్నంగా తయారైంది. ఎన్నికల సమయంలో డ్రెయినేజీ, రోడ్ల సమస్యలు పరిష్కరిస్తామంటూ నేతలు వస్తున్నారని, గెలుపొందిన తరువాత ఇటుగా చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.





డిఇఒ కార్యాలయం యుటిఎఫ్ నాయకులు

ఈ -శ్రమ్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

అసంఘటితరంగ కార్మికులు, వలస కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి సూచించారు. కరోనా వంటి ఆపత్కాల సమయంలో వలస కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు ఇబ్బందులు కష్టాలను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ లీవ్ పిటిషన్ ద్వారా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ఈ -శ్రమ్ పోర్టల్‌ను ప్రవేశపెట్టిందన్నారు. అసంఘటిత రంగ, వలస కార్మికులు, డొమెస్టిక్ వర్కర్స్, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తిదారులు, వీధి వ్యాపారులు, ఆశాలు, అంగన్‌వాడీలు, మత్స్యకారులు, మొక్కలు పెంచే కూలీలు, ఉపాధి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, పాల వ్యాపారులు, కొరియర్ బాయ్స్, లఘు వ్యాపారులు, ఇఎస్ఐ, పిఎఫ్ సభ్యత్వం లేనివారు, ఆదాయపు పన్ను చెల్లించనివారు నమోదు చేసుకోవాలన్నారు. 16 నుంచి 59 ఏళ్ల వయస్సు గలవారిని అర్హులున్నారు. జిల్లాలో 2,62,292 మందిని ఇప్పటివరకు నమోదు చేశామన్నారు. మిగిలిన వారు సంబంధిత పత్రాలతో సచివాలయాల్లో వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. నమోదైన వారికి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం వర్తిస్తుందన్నారు. ఈ డేటాబేస్ ఆధారంగా కార్మికులకు విధానపరమైన ప్రయోజనాలు కల్పించే అవకాశం ఉంటున్నారు. ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు ఈ డేటాబేస్ ఆధారపడుతుందన్నారు. నమోదైన కార్మికులు ప్రమాదవశాత్తు మరణించినా, అంగవైకల్యం పొందిన ఎక్స్‌గ్రేషియా సొమ్ము క్లెయిమ్ అధ్యక్షత నియమించిన జిల్లా కమిటీ సిఫార్సు మేరకు అందిస్తామన్నారు. వలస కార్మికులకు వారి నివసించే రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు లేకుంటే స్థానికంగా తెల్ల రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఈ యొక్క అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు డిఇఓకు సమస్యలను వివరించింది. ఉన్నత చదువుల కోసం అనుమతిని ఇవ్వాలన్నారు. వేసవిలో పనిచేసిన వారికి తగిన పరిహారం చెల్లించాలన్నారు. పాల్గొన్న ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించాలన్నారు. 2023 జనవరిలో తాత్కాలిక ప్రమోషన్‌లో పనిచేసిన వారికి రూ.2,500 గౌరవ వేతనం ఇచ్చేందుకు ఉత్తర్వులు ఇవ్వాలలన్నారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 5వ తేదీ వచ్చినా నేటికీ వేతనాలు రాలేదన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, నాయకులు దుర్గా ప్రసాద్, పెన్నాడ శ్రీనివాసరావు, మురుగేశ్వరరావు, కార్యకర్తలు ఏడుకొండలు, రమణ, ప్రదీప్‌కుమార్, ప్రసాద్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనతో బిసిలకు మేలు

ఎంఎల్‌సి కుడుపూడి సూర్య నారాయణ

ప్రజాశక్తి - అమలాపురం

కుల గణన జరగడం వల్ల బిసిల స్థితిగతులు పూర్తిగా మారిపోతాయని ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక గ్రాండ్ పార్క్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసి కుల గణనకు ముందుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్‌కు రానున్న ఎన్నికల్లో బిసిలు వెన్నుముఖగా నిలుస్తారనానరు. కులగణన విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో దోబూచులాడుతుందన్నారు. మండల కమిషన్ సమయంలో బిసి హక్కులు కోసం పోరాటం చేశామన్నారు. 15 శాతం వున్న అగ్రకులాలు దేశాన్ని శాసిస్తున్నాయని తెలిపారు. బిసిల్లో విద్యా, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయన్నారు. రాజకీయ రిజర్వేషన్ కోసం కాదు, తమ పిల్లలు బాగుండాలనే కుల గణన కోరుతున్నామని బొంతు భూషణ్ అన్నారు. బిసిల్లో ఉపాధి కూలీలు అధికంగా ఉన్నారన్నారు. కులగణన చేయడం వల్ల తమ కులాల్లో ఎంతోమంది ముందు వరసలో నిలబడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కుడిపూడి త్రినాథ్, గుత్తుల భానుప్రకాష్, దండుమేను రూపేష్‌కుమార్, ఎం.ప్రసాద్‌కరుణాకర్, కె.దుర్గ, సత్తిబాబు, కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఎంఎల్ఎ చిర్ల జగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ర్యాలిలో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. రూ.35 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో రూ.1.57 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం పలువురికి మందులు పంపిణీ చేశారు 25 ఏళ్లపాటు ర్యాలి గ్రామానికి సర్పంచ్‌గా సేవలందించిన కీర్తిశేషులు పేరిచర్ల నరసింహరాజు విగ్రహావిష్కరణ చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొడమంచి లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలను అందిస్తుందన్నారు. జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ముక్కంటి, తహాశీల్దార్ డివిఎన్.అనిల్‌కుమార్, జడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిపి కె.అన్నపూర్ణ, ఎంపిడిఒ నాతి బుజ్జి, ఇతర అధికారులు, వైసిపి నాయకులు, పంచాయతీ కార్యదర్శి కష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం మున్సిపాలిటీ పరిధిలోని బాలయోగి ఘాట్ 33/11 కెవి సబ్ స్టేషన్, 11 కెవి గవర్నమెంట్ హాస్పిటల్ ఫీడరు పరిధిలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకూ విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఇఇ ఎం.రవికుమార్ తెలిపారు. దుడ్డివారి అగ్రహారం రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్, నల్లవంతెన, ఒంటెద్దు వీధి, తామరచెరువు, వానపల్లి వారి వీధి, రవణం మల్లయ్య వీధి ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు. దీన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

మండపేట : మండపేట సబ్ డివిజన్ పరిధిలోని మండపేట, ఆలమూరు మండలాల్లోని మెర్నిపాడు, వెలగతోడు, పాలతోడు, మూలస్థానం, జొన్నాడ గ్రామాల్లో చెట్లకొమ్మలు తొలగింపు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ వై.విజయానంద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రామచంద్రపురం : కె.గంగవరం మండలంలోని 11కెవి మసకపల్లి ఫీడర్ పరిధిలోని బ్రేకటింగ్ నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మసకపల్లి, బట్లబలిక, కుడుపూరు, పేకేరు, తాళ్లపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ వై.విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు, వినియోగదారులు దీనికి సహకరించాలని కోరారు

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి - యంత్రాంగం

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికీ వైద్యం అందుతుందని బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష భాగంగా వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. **రామచంద్రపురం** మండలం ఏరుపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా ఇప్పటికే ఇంటింటా ఆరోగ్య సర్వే జరిగిందన్నారు. ఈ సర్వేలో గుర్తించిన రోగులందరికీ ఉచితంగా వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ వైద్యులతో పాటు మెడికోవర్, అపోలో వంటి ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యులు వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రం, అంగన్‌వాడీ స్టాల్, మెడికల్ ఆఫీసర్ సెంటర్, ఆరోగ్య మిత్ర కౌంటర్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు మెర్నిడి వెంకటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంచుమర్తి బాబూరావు, ఎంపిడిఒ సెలెట్‌రాజు, సర్పంచ్ పాల్గొన్నారు. **ఆలమూరు** మండలం మడికి శివారు చిలకలపాడు సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎఎంసి చైర్మన్ యనమదల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అంగన్‌వాడీ స్టాల్‌ను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పడమటి సుజాత, ఇఒపిఆర్‌డి రాజకుమార్, వైద్యాధికారి డాక్టర్ సువర్చల, కార్యదర్శి మోక్షాంజలి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. **కొత్తపేట** మండలం బిళ్లకుర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం సర్పంచ్ నెల్లి లక్ష్మీపతి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపిపి మార్గాన గంగాధర్‌రావు, జడ్‌పిటిసి సభ్యులు గూడపాటి రమాదేవి, ఎఎంసి చైర్మన్ రెడ్డి రవిదేవి, ఎంపిటిసి సభ్యులు బి.నాగరాణి, పార్టీ నాయకులు కాకర సర్వేశ్వరరావు, ఎంపిడిఒ ఇ.మహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండల తాతపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు పి.వీరవెంకటసూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి పాల్గొని మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో 504 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.రత్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎ.శాంతి, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ కె.సూర్యారావు, వైద్యాధికారులు గీతాంజలి, కె.రాకేష్‌కృష్ణ, రామతులసి, ఎస్‌వివి.సత్యనారాయణ, పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** సచివాలయం-2లో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని డిఎంఅండ్‌హెచ్ఒ ఎం.దుర్గారావుదొర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడిమి చిన్నవరాజు, జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, వైసిపి సేవాదళ్ జిల్లా వైస్ చైర్మన్ పెయ్యల రమణ, తాహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, వైద్యాధికారి ఎల్.నాగార్జున, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో శిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఒ

ఇసుక లారీ, జెసిబి స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలు జెసిబిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని బొబ్బర్లంకలో బుధవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న వచ్చిన విశ్వనీయ సమాచారంతో ఎస్ఐ బివై.కిరణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి ఇసుక లారీని, జెసిబిని పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. గురువారం తహశీల్దార్ కోర్టులో హాజరుపరిచ్చారు. తహశీల్దార్ డివిఎన్.అనిల్‌కుమార్ ప్రథమ తప్పిదంగా భావించి రూ.5వేల జరిమానా విధించారు.

తాగునీటి ట్యాంకుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

తోటపేటలో రూ.79 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే మంచినీటి ట్యాంక్ పనులకు బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో వాటర్ ట్యాంక్‌తో పాటు పైపులైన్లు నిర్మిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు మెర్నిడి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు అల్లం నాగసంధ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సివి రామన్' అధినేత వేణుకు సత్కారం

ప్రజాశక్తి - అమలాపురం

వరల్డ్ టీచర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ తరపున క్లబ్ ప్రెసిడెంట్ జివిఎస్.మల్లిబాబు ఆధ్వర్యంలో అమలాపురం సివి రామన్ పాఠశాల అధినేత రవణం వేణుగోపాలరావుని సన్మానించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ సెక్రటరీ చిక్కాల సతీష్, గోకరకొండ నాగేంద్రరావు, బూరగాయల శివరామకృష్ణ, సప్పా నాగేశ్వరరావు, కె.సత్యనారాయణ, వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శిరంగు కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

భీమనపల్లి పంచాయతీ సూదాపాలేనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ శిరంగు కుక్కుటేశ్వరరావు కుటుంబాన్ని గురువారం పలువురు పరామర్శించారు. కుక్కుటేశ్వరరావు సతీమణి వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుమారులు సొసైటీ అధ్యక్షులు శిరంగు సత్తిరాజు, నాగకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి బాబి, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, సిఇఒ నరసింహారావు, సర్పంచ్‌లు పెయ్యల రాజ్‌కుమార్, పరమట శ్యామ్‌కుమార్, ఎంపిటిసి సభ్యులు వంగా గిరిజకుమారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకట్ల అబ్బాయి, మాజీ ఎంపిపిలు నిమ్మకాయల అనురాధ, పెయ్యల విష్ణుమూర్తి, మాజీ సర్పంచ్‌లు అరిగెల నానాజీ, యాళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు యాళ్ల దొరబాబు,నిమ్మకాయల జగ్గయ్య నాయుడు, బండారు రాజా, పళ్ల నానాజీ,అడబాల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నిరంకుశ విధానాలు మానుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్‌టిసి ప్రజా రవాణా అధికారి కార్మికుల పట్ల అనుసరిస్తున్న నిరంకుశ విధానాలపై యునైటెడ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతరం జెసికి ఫిర్యాదు చేశారు. ఆర్‌టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సెప్టెంబర్ 14న ధర్నా నిర్వహించి, జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నం చేశామన్నారు. అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడానికి ఆయన నిరాకరించారన్నారు. సెప్టెంబర్ 21న అసోసియేషన్ ప్రతినిధులు డిపిటిఒకు సమస్యలు నివేదించేందుకు సమయం కోరగా తిరస్కరించారన్నారు. ప్రభుత్వ పెన్షన్ లేదని, ఉన్న ఉద్యోగానికి భద్రత లేని నిబంధనలు తీసుకొచ్చారన్నారు. చిన్నపాటి తప్పులకు రిమూవ్ అయినఉద్యోగులకు అప్పీళ్లలో ఇంకా ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. 1/2019 సర్క్యులర్ ని సక్రమంగా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావలసిన 2017 పేస్కేలు ఎరియర్స్ నేటికీ చెల్లించలేదన్నారు. నాలుగేళ్లుగా లీవ్ ఎన్ కాష్మెంట్ కూడా ఇవ్వలేదని తెలిపారు. రెస్ట్ రూములు లేవని, టాయ్‌లెట్స్ లేక బహిరంగ మల విసర్జన చేయాల్సి వస్తుందని వాపోయారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్‌సి వర్గీకరణకు ఈనెల 7న మంద కృష్ణ ఆధ్వర్యంలో అల్లంపూర్ నుంచి హైదరాబాదు వరకు నిర్వహించనున్న పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఉప్పలగుప్తంలో ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ సత్తాల దుర్గారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆకుమర్తి రమేష్, మోకాటి రామ్మూర్తి, వంగలపూడి నరసింహమూర్తి, చేట్ల విద్యాసాగర్, పలివెల రాంబాబు, చుట్టుగుళ్ల సత్తిబాబు, పెదపూడి శ్రీనివాస్, వంగలపూడి నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి - యంత్రాంగం

చంద్రబాబుకు మద్దతుగా టిడిపి ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. **అమలాపురం** పట్టణంలో షాదీఖానా వద్ద నిర్వహిస్తున్న మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో చేపట్టిన టిడిపి దీక్షలు కొనసాగుతున్నాయి. టిడిపి అల్లవరం మండలం అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా అమలాపురం అసెంబ్లీ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, నాయకులు పెచ్చెట్టి చంద్రమౌళి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, టౌన్ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ, మల్లుల పోలయ్య, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు పెచ్చెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రి రామస్వామి తదితరులు పాల్గొన్నారు. **మండపేటలో** నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షలు కొనసాగుతున్నాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో గురువారం కపిలేశ్వరపురం మండలంలోని నాగులచెరువు, వల్లూరు, వడ్లమూరు, కాలేరు, వెదురుమూడి, కపిలేశ్వరపురం, తాతపూడి, కోరుమిల్లి, అద్దంకివారిలంకలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. తొలుత ఎంఎల్ఎ వేగుళ్ల, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబులు వారికి పార్టీ కండువాలు వేసి దీక్ష ప్రారంభించారు. సాయంత్రం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, టిడిపి కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు దీక్షలో పాల్గొన్న నేతలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రామచంద్రపురంలో** నిర్వహిస్తున్న రిలే దీక్షలు గురువారం నాటికి 23వ రోజుకు చేరుకున్నాయి. పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్, పితాని వీరభద్రరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు మేడిశెట్టి సూర్యనారాయణ, సలాది రమేష్, రాయుడు లీలా శంకర్ , నాయకులు గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, కొమరిన వీర్రాజు, ఉండవల్లి సుబ్బారావు, సిహెచ్‌వివివి.చౌదరి తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి - మండపేట

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపు నిచ్చారు. మండలంలోని పాలతోడులో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహాశక్తి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఇటు వంటి దుర్మార్గపు పాలనను తరిమి కొట్టాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు. అనంతరం గ్రామంలో ఎన్‌టిఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిల్లా తాతాలు, పండ శేఖర్, గుణ్ణం సాయిబాబా, బొక్క రామకృష్ణ, మందపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

వితంతువుకు అబ్బిరెడ్డి ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి అమలాపురం

అమలాపురం గొల్లగుడెంలో భర్తను పోగొట్టుకుని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వితంతువు దాసం లక్ష్మికి అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ఫౌండర్ అబ్బిరెడ్డి సురేష్ రూ.10వేల సాయం అందించారు. సూరపురెడ్డి సురేష్ ఆమె పరిస్థితిని ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. అబ్బిరెడ్డి మల్లేష్ చేతుల మీదుగా లక్ష్మికి ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులకు, సురేష్‌కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఈశ్వరరావు, అబ్బిరెడ్డి మూర్తి, వింటి దిలీప్, గుర్రాల రమేష్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు అమలాపురం మండలం పేరు సర్పంచ్ దాసరి అరుణ తెలిపారు. గురువారం గ్రామంలోని సంత మార్కెట్‌లో చాలా కాలం నుంచి అసంపూర్తిగా ఉన్న మరుగునీటి డ్రెయిన్ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో ఈ పనులు చేపట్టామన్నారు. ఈ డ్రెయిన్ పనులు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, కార్యదర్శి సూరపరాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రౌతులపూడి

అప్పులోల్ల ఒత్తిడి భరించలేక గడ్డి మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బి.నాగేశ్వరరావు కొందరు వ్యక్తుల నుంచి అప్పు తీసుకున్నాడు. రోజు రోజుకీ అతనిపై అప్పులోల్లు ఒత్తిడి చేయసాగారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల మూడో తేదీన అప్పుల్లో ఒత్తిడి తట్టుకోలేక గడ్డి మందు తాగాడు. దీంతో ఆ వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అతని పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ అబ్దుల్ నబి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

సారా కాస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని తెలికిచర్ల గ్రామ శివారులో పొలంలో నాటు సారా కాస్తున్న బొల్లం సత్యనారాయణను ఎస్ఇబి అధికారులు అరెస్టు చేశారు. సారాను కాసేందుకు సిద్ధం చేసిన మూడు బెల్లపు ఊట డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వ్యక్తిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఇబి ఎస్ఐ పి సుధీర్ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - కడియం

మండల కేంద్రమైన కడియంలోని చైతన్య నగర్ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 12 మంది జూదరులను అరెస్టు చేశారు. ముందస్తు సమాచారంతో ఎస్ఐ ఎల్.బాలాజీ సుందరరావు తన సిబ్బందితో కలిసి ఈ శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 12 మందిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ.50,680లను, పదిహేడు సెల్ ఫోన్‌లు, తొంభై ప్లాస్టిక్ నాణేలు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

డ్రంక్ డ్రైవ్ నిందితులకు జరిమానా

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

కిర్లంపూడి మండలం కష్ణవరం టోల్ ప్లాజా వద్ద కిర్లంపూడి ఎస్ఐ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 1 కారు, ఆటో, 4 బైకులు నడుపుతున్న డ్రైవర్లను అదుపులో తీసుకుని వారిని గురువారం ప్రత్తిపాడు కోర్టులో హాజరుపర్చారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమాన విధించారు. రెండోసారి మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించినట్లు ఎస్ఐ తెలిపారు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని ఇర్రిపాక గ్రామంలో జగ్గంపేట ఎస్ఐ కె.నాగార్జున రాజు ఆధ్వర్యంలో కోడిపందేల శిబిరంపై దాడులు చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, రెండు కోళ్లతోపాటు, రూ.3,600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో శుక్రవారం కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ చెప్పారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందించాలి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేయడమే ప్రభుత్వం విధానమని పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు అన్నారు. గురువారం గడపగడకూ కార్యక్రమంలో భాగంగా శ్రీరాంపురంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ రావి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందజేసి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఎన్నాళ్ల నుంచో కీలక సమస్య శ్రీరాంపురం కాకినాడ ఆర్‌టిసి బస్సు వెయ్యాలని ప్రజలు ఎంఎల్ఎను కోరారు. దీనిపై ఎంఎల్ఎ తక్షణమే స్పందించి ఆర్‌టిసి అధికారులతో సంప్రదించి నేటి నుంచే కాకినాడ శ్రీరాంపురం ఆర్‌టిసి బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఎల్ఎ ప్రజలకు హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందజేస్తామని తెలియజేశారు. అనంతరం రూ.35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీరాంపురం రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాల సుదర్శన్, సర్పంచులు నక్క మణికంఠ బాబు, నాయకులు కారే శ్రీనివాసరావు, బండి దావీదు, సానానాగు తదితరులు పాల్గొన్నారు.

2వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

మండలంలోని హుస్సేన్‌పురంలో వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా శెట్టిబలిజిపేటలో ఏర్పాటు చేసిన భారీ అన్నదానంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సుమారు 2000 మందికి భోజనాలు అందజేశారు. పెద్దాపురం నియోజవర్గం సంఘం కన్వీనర్ పెంకే వెంకటలక్ష్మి, గ్రామ నాయకులు చల్లా బుజ్జి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలివెల చంద్రశేఖర్, జి.గోవిందు, గుడాల గణేష్, వాసంశెట్టి ముసలయ్య, కొప్పిశెట్టి గోవిందు, దొంగ ముసలయ్య, పలివెల శివ, బొంతు లోవరాజు, పెంకే గోపి పాల్గొన్నారు.


సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ప్రజలకు అందించే సేవల ద్వారానే నాయకులకు ప్రజల్లో నిరంతర గుర్తింపు లభిస్తుందని వైసిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావు అన్నారు. సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలతో వేడుకలు జరగగా దానిలో సీనియర్ నాయకులు సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని వైస్ చైర్మన్ మోజెస్ దంపతులతో కేకు కోయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అభివద్ధి పనుల విషయంలో మోజెస్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పేదలకు కిరాణా, కూరగాయలను, ప్రభుత్వ ఆసుపత్రిలో రోజులకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, అధికారులు, కౌన్సిలర్లు, వాలంటీర్లు, శుభాకాంక్షలు తెలిపారు.

వీధి వ్యాపారాల క్రమబద్ధీకరణకు జోన్లు

ప్రజాశక్తి-కాకినాడ


అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ నాగ నరసింహారావు

కాకినాడ నగర సుందరీకరణ, ట్రాఫిక్ సమస్యలు, ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వీధి వ్యాపారాలను క్రమబద్ధీకరించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు తెలిపారు. వీటి నిమిత్తం కాకినాడ నగరంలో వ్యాపారాలకు అనుకూలంగా లేనివి, అనువైన ప్రాంతాలను గుర్తించి 42 జోన్లుగా విభజించినట్లు ఆయన వెల్లడించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మెప్మా అధికారులతో ఈ అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం కాకినాడను 11 రెడ్ జోన్లుగాను, 25 గ్రీన్ జోన్లగాను, 6 యాంబర్ జోన్లుగాను విభజించామన్నారు. గ్రీన్ జోన్లలో నిరంతరాయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని, రెడ్ జోన్లలో మాత్రం వ్యాపారాలకు అనుమతించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. యాంబర్ జోన్లలో మాత్రం నిర్దేశించిన సమయాల్లో మాత్రమే వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. గతంలో చేసిన సర్వే ప్రకారం కాకినాడ నగరంలో సుమారు 1900 మంది స్ట్రీట్ వెండర్లను గుర్తించామన్నారు. ఈ సంఖ్యను మరోసారి నిర్ధారించుకుని ఆయా జోన్లలో వ్యాపారాలకు అనుమతించే అంశంపై నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేయాలని కమిషనర్ ఆయా శాఖలను ఆదేశించారు. యాంబర్, గ్రీన్ జోన్లలో వ్యాపారాలు చేసుకునేందుకు అనువుగా నగరపాలక సంస్థ తరపున మంచినీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, ఆయా ప్రాంతాలను చదును చేయడం వంటి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎస్‌తీ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిసిపి కె.హరిదాస్, ఎసిపి నాగశాస్త్రులు, టిపిఆర్‌ఒ మానే కృష్ణమోహన్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డేగల వెంకట రాజు పాల్గొన్నారు.

ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధికి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె పూర్వ విద్యార్థి, అమెరికాలోని బోస్టన్ గ్రూప్ అధిపతి కోట ఎం.సుబు ఇన్నోవేషన్, ఎంటర్ప్రెన్యూర్షిప్ అభివృద్ధికి రూ.కోటి నిధులు ఇవ్వడానికి అంగీకరించిన నేపథ్యంలో గురువారం ఎంఒయు చేసుకున్నారు. ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ సుబు కోట ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్న రూ.కోటి నిధులతో యూనివర్శిటీలో వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, ఎంపికైన విద్యార్థుల ఆలోచనలను ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేయడానికి కావాల్సిన పరికరాలు, సాంకేతిక సహాయం అందించడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. జెఎన్‌టియుకెలో ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ కోసం ముందుకు వచ్చిన కోట ఎం.సుబును యూనివర్శిటీ తరపున హదయపూర్వకంగా అభినందిస్తున్నామన్నారు. కోట ఎం.సుబు మాట్లాడుతూ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ నుంచి తాను 1966లో ఇసిఇ విభాగంలో ఇంజనీరింగ్ పట్టా అందుకున్నానన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేందుకు పూర్వ విద్యార్థిగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ కెవి.రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ట్రై గ్రూప్ నుంచి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ కుటుంబానికి ఎంపీ బోసు పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

అన్నాయిపేట గ్రామ సర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబు సోదరుడు రామకృష్ణ కుటుంబాన్ని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట జడ్‌పిటిసి మాజీ సభ్యులు ఇంత సంతోషం, ప్రముఖ వైద్యులు రాంబాబు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

. చిన్నారి వైద్యానికి సాయం మంజూరు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

వేట్లపాలెం గ్రామానికి నాలుగు నెలల చిన్నారి కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఆమె వైద్యానికి రూ.18 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసినట్టు గురువారం రాత్రి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు తెలిపారు. చిన్నారి అనారోగ్యంపై తల్లిదండ్రులు దొరబాబును ఆశ్రయించగా ఆయన చిన్నారిని, తల్లిదండ్రులను సిఎం జగన్ వద్దకు తీసుకు వెళ్లి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వివరించారు. దీంతో ముఖ్యమంత్రి జగన్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.18 లక్షలు మంజూరు చేసినట్టు దొరబాబు తెలిపారు

కేశవరంలో సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - మండపేట

గర్భిణుల ఆరోగ్యంపై వైసిపి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటుందని ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్నబాబు అన్నారు. గురువారం కేశవరంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రక్తహీనతతో ఇబ్బంది పడకూడదని, మహిళలు పౌష్టికాహార లోపాలతో ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో ప్రభుత్వం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తుందన్నారు. అనంతరం మాతా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను పరిశీలించారు

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైపిపి ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనకు విశేష కషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. పటవల పంచాయితీ కొత్తూరు గ్రామంలో ఎన్ . హెచ్. 216 నుంచి వలల తయారీ కేంద్రానికి ఓ.ఎన్. జి. సి. నిధులు రూ. 15 లక్షలతో తుల్యభాగ నది ఒడ్డున రిటైనింగ్ వాల్ నిర్మాణం, సి.సి. రోడ్డు ,అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సతీష్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పినపోతు కామేశ్వరరావు, ఎంపీపీ రాయుడు సునీత, ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జడ్పిటిసి దొమ్మేటి సాగర్, ఎంపీటీసీ తణుకు వరలక్ష్మి, సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, దూలిపూడి బాబీ, కొపనాతి నాగరాజు, మాజీ సర్పంచ్ కాలా సూరిబాబు, కొప్పిశెట్టి వెంకట్, కాలా వెంకటరమణ, కె. చంద్రశేఖర్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, కార్యదర్శి రమణమ్మ, కాశి లక్ష్మణస్వామి, రెడ్డి సతీష్, దెయ్యాల సత్యనారాయణ, రత్నకుమారి పాల్గొన్నారు.

ఘనంగా పిఠాపురం రాజా జయంతి

ప్రజాశక్తి-కాకినాడ

రావు వెంకట కుమార మహీపతి సూర్యారావు బహదూర్ (పిఠాపురం రాజా) జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఉన్న పిఠాపురం రాజా విగ్రహానికి 93 బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిఆర్ కళాశాలకు వెళ్లి అక్కడ రాజా చిత్రపటానికి పూలమాలలు వేశారు. కళాశాలలో అందుతున్న విద్యా సేవలను ప్రిన్సిపల్ కృష్ణారావు వద్ద తెలుసుకున్నారు. కళాశాలలో పిఠాపురం రాజా విగ్రహాన్ని ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని దీనికి పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలను అందిస్తామని గణేష్ చెప్పారు. జిల్లాలో రూ.కోట్ల విలువ చేసే ఆస్తులను రాజా వారు అందించి విద్యాదాతగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎవిడి మెంటారావు,కొరుప్రోలు గౌరీ నాయుడు, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, రావు విజయ్ పాల్గొన్నారు.


పిఠాపురం రాజాకి నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఉత్సాహంగా స్పేస్ వాక్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


స్పేస్ వాక్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఇస్రో సిబ్బంది

ఈ నెల 8న రాజమహేంద్రవరం నగరంలో నిర్వహించనున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం నందం గనిరాజు జంక్షన్ నుంచి విద్యార్థులతో నిర్వహించిన స్పేస్ వాక్‌కు కమిషనర్ దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి శ్రీహరికోట ఎస్‌డిఎస్‌సి గ్రూప్ డైరెక్టర్ పి గోపీకృష్ణ, షార్ ఎల్ఎస్ఎస్ఎఫ్ జిఎం ఎన్. విజయకుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె దినేష్ కుమార్, రాజమహేంద్రి మహిళా కళాశాల చైర్మన్ టికె.విశ్వేశ్వర రెడ్డి పూలమాలలు వేసి నివాళలర్పించారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఇస్రో ఆధ్వర్యాన వేంకటేశ్వర ఆనం కళాకేంద్రం దగ్గర రాకెట్స్, ఇతర పరికరాలతో కూడిన ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనను రోజుకి పదివేల మంది విద్యార్థులు తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మిగతా ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కాలేజీల్లో నిర్వహించడం సహజమని, అయితే ప్రజల మధ్యన ఇస్రో అంతరిక్ష వారోత్సవాలు ఏర్పాటు చేసిందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనల్లో వస్తున్న మార్పులపై విద్యార్థులు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన ఈ వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. షార్ ఎల్ఎస్ఎస్ఎఫ్ జనరల్ మేనేజర్ ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ అంతరిక్ష వారోత్సవాలను పురస్కరించుకుని ఇప్పటికే విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, డ్రాయింగ్ పోటీలకు మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రజల నడుమ నిర్వహిస్తున్న అంతరిక్ష వారోత్సవాలు రికార్డు సష్టించబోతున్నాయన్నారు. మానవాళికి అవసరమైన సౌకర్యాల కల్పనకు ఇస్రో పరిశోధనలు నిరంతరం కొనసాగిస్తూ ఇప్పటికే ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని శ్రీహరికోట ఎస్‌డిఎస్‌సి గ్రూప్ డైరెక్టర్ పి గోపీకృష్ణ అన్నారు. అన్వేషణ నిరంతరం కొనసాగుతుందన్నారు. శ్రీహరికోట ఎస్‌డిఎస్‌సి హెడ్ బడ్జెట్ లీలా నాగ శ్రీనివాస్, పలువురు ఇస్రో సైంటిస్టులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

అమలాపురం రూరల్ : స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్ఎస్.నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్, ఎమ్‌డి కె.శ్రావణ్‌దిలీప్ యాలంగి వరప్రసాద్, చోడే జాన్ పాల్, బి.శ్రీనివాస్, డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి, కరాటం సూరిబాబు తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంసోన్, ఎం.రోషిణి, ఎం.పార్వతి, అనురాధ, సత్యశ్రీ, సూర్యకుమారి, కవిత, రత్నవాణి పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ పొన్నాడ

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైసిపి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఎంఎల్ఏ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. తాళ్లరేవు అంబేద్కర్ భవనంలో వైసిపి మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన జగనే ఎందుకు కావాలంటే సభలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి అత్యధిక స్థాయిలో పార్టీకి ఓటు బ్యాంకు వచ్చేలా అందరూ కృషి చేయాలని కోరారు. గతంలో ఇతర పార్టీలకు వచ్చిన ఓట్లను సైతం మన పార్టీ వైపు మలుచుకునేలా పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, రాయుడు గంగాధర్, రేవు మల్లీశ్వరి, కాశీ లక్ష్మణస్వామి, ధూళిపూడి బాబీ, కోపనాతి నాగరాజు, రెడ్డి రెడ్డి బాబు, కాట్రేనికోన ఎంపిపి పాలెపు లక్ష్మి, ధర్మారావు పాల్గొన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

రాజపుడిలో సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రాజపుడిలో గ్రామ సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సచివాలయాన్ని స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వైద్యులతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 394 మంది వచ్చి పరీక్షలు నిర్వహించరన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, ఎంపిడిఒ వసంత కుమార్, వైసిపి నాయకులు ఒమ్మి రఘురాం, ఉయ్యూరి నాని, కరుటూరి వీర్రాజు ఉన్నారు.

గొల్లలగుంటలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్


మండలంలోని గొల్లలగుంటలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రథయాత్ర కమిటీ దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ హాజరై గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబు తొందర్లోనే కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, తిరుమల రాజు, మురళి రాజు, చింతాకుల ఈశ్వరరావు, రాయుడు గోవిందు, గుమ్మళ్ల అనంతలక్ష్మి, తిప్పన సత్యవతి, రాపాక లక్ష్మి, గెద్దాడ సత్యవేణి, గొల్లవిల్లి వరలక్ష్మి, చల్లా రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

యానాం వార్తలు

15న రాత పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న థియేటర్ అటెండెంట్ పోస్టుకు ఈనెల 15న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ రాతపరీక్ష నిర్వహించనున్నట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ డ్రైవర్ గ్రేడ్-3 పోస్టులకు రాతపరీక్ష పుదుచ్చేరిలోని భారతీదాసన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 0413-2233398 నెంబర్లను సంప్రదించాలన్నారు.


ఎంపీ వైద్యులింగంకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా ఎంపి వైద్యలింగం పుట్టినరోజు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యులు, పుదుచ్చేరి పిసిసి అధ్యక్షులు వి.వైద్యలింగం 74 వ పుట్టినరోజు వేడుకలను యానాం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మల్లాడి సత్తిబాబు, అర్ధాని దినేష్‌ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫెర్రీ రోడ్డులో గల మల్లాడి సత్తిబాబు కార్యాలయం వద్ద అభిమానుల సమక్షంలో భారీ కేక్‌ని కట్ చేశారు. అనంతరం బైక్ ర్యాలీను నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి బీరాస్వామి, దున్నా చక్రవర్తి, లంకే నాగూర్, లంకే అంజయ్య, లంకే శ్రీను, వేపాటి వెంకటేశ్వర్లు, లంకే జాన్, కెఎస్ఆర్ చౌదరి, లంక బంగారం పాల్గొన్నారు.